అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదు

- లక్ష్మాపూర్ సర్పంచ్ సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సత్యనారాయణ

చందూర్, సెప్టెంబర్ 30 : బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులు చేపడుతుంటే.. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓర్వలేక అడ్డుకోవడం సరికాదని లక్ష్మాపూర్ సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి శనివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలోని బస్టాండ్ ప్రాంగణంలో నీటి ట్యాంకు ఏర్పాటుపై ఇతర పార్టీల నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అభివృద్ధిని ఆపే దిశగా బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామంలో అందరి సమక్షంలో బస్టాండ్ ఎదుట నీటిట్యాంకును నిర్మించాలని తీర్మానం చేసిన తర్వాతే పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. శనివారం కూడా జిల్లా స్థాయి అధికారులు గ్రామస్తులతో కలిసి ట్యాంకు నిర్మాణం కోసం అనువైన స్థలం కోసం పరిశీలించగా.. బస్టాండ్ వద్దనే సరైందని అధికారులు గుర్తించారని తెలిపారు. మరోసారి అక్కడే వాటర్ ట్యాంకు నిర్మించాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మున్నీనాయక్, ఏఈ అజయ్, మిషన్ భగీరథ ఏఈ నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట మార్పిడిపై అవగాహన సదస్సు

వర్ని, సెప్టెంబర్ 30 : మండలంలోని తగిలేపల్లి గ్రామంలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో పంట మార్పిడిపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. కేంద్రీయ కృషి విజ్ఞాన కేంద్రం – రుద్రూర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, కెనరా బ్యాంకు అధికారులు పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. నర్సరీల పెంపకం, కూరగాయల సాగుతో పాటు పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. వర్ని ప్రాంత రైతులు ఎక్కువగా వరి సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని, పంట మార్పిడి చేపట్టాలని సూచించారు. సదస్సులో కెనరా బ్యాంకు అధికారులు రవి, గోపాల్, శాస్త్రవేత్త రాజ్‌కుమార్, సర్పంచ్ వెంకన్న, ఉపసర్పంచ్ మహేశ్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

రుద్రూర్, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలో నేడు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని విద్య, సామాజికవేత్త విశ్వనాథ్ మహాజన్ శనివారం పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి వ్యక్తీ తన వంతు బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

బదిలీపై వచ్చిన హెడ్‌మాస్టర్‌కు సన్మానం

జక్రాన్‌పల్లి, సెప్టెంబర్ 30 : మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌కు బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు ఎస్.లింగన్నను టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వి.సాయన్న శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బబ్లూ, వై.ప్రతాప్, బి.మోహన్, టి.నాగేశ్వర్, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళ పెట్రోలింగ్ నిర్వహించాలి

సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్మూర్ ఏసీపీ జగదీశ్ చందర్

ముప్కాల్, సెప్టెంబర్ 30: రాత్రి వేళల్లో బ్యాంకులు, ఏటీఎంలు, దేవాలయాలు ఉన్న ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి ఆర్మూర్ ఏసీపీ జగదీశ్ చందర్ సూచించారు. శనివారం రాత్రి ఆయన ముప్కాల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. గణేశ్ నిమజ్జనాలను విజయవంతంగా ముగించారని ఎస్సై భాస్కరాచారి, సిబ్బందిని అభినందించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు 'విజయ్' విద్యార్థులు

ఆర్మూర్, సెప్టెంబరు30: పట్టణంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత దివాకర్ తెలిపారు. మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో రాకేశ్‌రెడ్డి, హరిప్రియ ప్రతిభ చూపారని తెలిపారు. ఈనెల 1 నుంచి 2 వరకు ఆర్మూర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సురేశ్, ధర్మపురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ పార్టీలో చేరిన మాదిగ, ముదిరాజ్, గిరిజనులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్

ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్‌తో పార్టీలో చేరిన వారు

మోపాల్ (ఖలీల్‌వాడి), సెప్టెంబర్ 30 : రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు వెల్లువెత్తుతున్నది. గోవన్నను మరింత బలపర్చేందుకు కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మోపాల్ మండలం మంచిప్ప గ్రామం నుంచి వందలాది మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ.. మంచిప్పకు చెందిన ముదిరాజ్, ఎస్సీ (మాదిగ), గిరిజనులు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. మంచిప్పలో త్వరలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని బాజిరెడ్డి గోవర్ధన్ ఆవిష్కరిస్తారని చెప్పారు. అక్కడ కొనసాగుతున్న ప్రాజెక్టుపై అవాస్తవాలను ప్రచారం చేస్తున్న విషయమై ఆయన స్పందిస్తారని, అక్కడి ప్రజలు, రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ మేలు చేసే విధంగానే వ్యవహరిస్తుందని అన్నారు. ముదిరాజ్ సంఘం నుంచి 50 మంది, మాదిగ సంఘం నుంచి 50, మంచిప్ప లంబాడా తండా నుంచి సుమారు వంద మంది పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కమలానరేశ్, ఎంపీపీ లతా కన్నీరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీను, రైతుబంధు సమితి మండల కన్వీనర్ శ్రీనివాస్‌రావు, కేసీఆర్ సేవాదళ్ కన్వీనర్ కోర్వ దేవేందర్, మంచిప్ప సర్పంచ్ సిద్ధార్థ్, ఉప సర్పంచ్ జగదీశ్, కో –ఆప్షన్ మెంబర్ అజీమ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాంధారి శ్రీను, జై భారతి యూత్ ప్రెసిడెంట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

పథకాల లబ్ధిదారులు కేసీఆర్‌కు అండగా నిలవాలి

- ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్
- 364 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్

నిజామాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులందరూ సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు, ఒలింపిక్ అసోయేసిషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ పిలుపునిచ్చారు. రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి, ఇందల్వాయి, నిజామాబాద్, మోపాల్ మండలాలకు చెందిన 364 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరయ్యాయి. నిజామాబాద్‌లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. ఆడబిడ్డల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులబాధ పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.1,00,116 అందజేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇస్తారని, మోసపూరితమైన వారి మాటలను నమ్మొద్దని సూచించారు. ఈ సారి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపట్టి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. లబ్ధిదారులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో క్యాంప్ కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో జడ్పీటీసీలు బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి, దాసరి ఇందిరా లక్ష్మీనర్సయ్య, కమలా నరేశ్, ఎంపీపీలు రమేశ్‌నాయక్, అనూషా ప్రేమ్‌దాస్, లతా కన్నీరాం, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు చింత శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రావు, మొచ్చ శ్రీనివాస్, సర్పంచ్‌చులు, ఎంపీటీసీలు, తహసీల్దార్, అధికారులు సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మోత్కూరి నారాయణ

రుద్రూర్, సెప్టెంబర్ 30 : మండలకేంద్రంలో బోధన్ చేనేత సహకార సంఘం 71వ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మోత్కూరి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో అక్టోబర్ 2022 నుంచి మార్చి 2023 వరకు ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు దత్తాద్రి, డైరెక్టర్లు నూత్‌పల్లి గణేశ్, పోశెట్టి, భూమయ్య, శంకర్, లక్ష్మి, నాగరాజు, నర్సింహులు, విజయ్, సభ్యులు పాల్గొన్నారు.

నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డిని తన స్వగృహంలో హిందూ జిల్లా ఆల్ మ్యారేజ్ బ్యూరో అధ్యక్షుడు గుడిపల్లి నాగిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ బిల్డింగ్ కోసం స్థలాన్ని మంజూరు చేయాలని విన్నవించారు.

– ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 30

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

FOR LEASE/RENT

★1000 Sq.ft కమర్షియల్ స్థలం (గ్రౌండ్ ఫ్లోర్), ఇ.నెం.5-5-255, వివేకానందకాలనీ, ప్రియదిలక్స్ రోడ్, కామారెడ్డి నందు లీజ్/కిరాయికి ఇవ్వబడును. సం॥ 8185975007, 9849567007

NTZ-309190

FLAT FOR SALE

★Belford Residency @Kompally 2BHK Ready to move 825 Sft 43.26*lks With Solar Geyser, Parking with Charging Provision & More **Cell: 81251 53011**

NTZ-308899

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.

NT-310339

WANTED

★అనఘా షాపింగ్‌మాల్ ఆర్‌పి రోడ్, నిజామాబాద్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) సెక్యూరిటీ గార్డ్స్, టైలర్స్ (M/F) కావలెను. ఆసక్తిగలవారు నేరుగా సంప్రదించండి.

NTZ-321171

PLOT FOR SALE

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.

NT-1932

PLOT FOR SALE

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనవైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.

NT-318030

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373

NT-318380

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.